www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 149 | హైదరాబాద్ | సోమవారం | 22-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యామ్‌పై వాదనలు వినిపిస్తాం



**హైదరాబాద్ సెప్టెంబర్ 21(సిద్దిపేట పవర్):**

ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఆయన పర్యటించారు. పాలకవీడు మండలంలో జవహర్ జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రేపు ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యామ్‌పై వాదనలు వినిపిస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో కూలిపోయే కాళేశ్వరం కట్టారని చెప్పారు. దీనిపై విచారణ జరుగుతోందని.. అది పూర్తయిన తర్వాత చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా సాధించి తీరుతామని తెలిపారు

# అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు..





**మేడారం జాతర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష**

**గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగవద్దని స్పష్టం**

**పూజారుల సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు నిర్ణయం**

**ఈ నెల 23న మేడారం సందర్శించి డిజైన్లు ఖరారు చేయనున్న ముఖ్యమంత్రి**

**అమ్మవార్ల గద్దెలను యథాతథంగా ఉంచాలని కీలక ఆదేశం**

**2026 జాతర నాటికి ప్రపంచస్థాయి సదుపాయాల కల్పనే లక్ష్యం**

**హైదరాబాద్ సెప్టెంబర్ 21(సిద్దిపేట పవర్):**

మేడారం సమ్మక్కసారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి కోసం రూపొందించే మాస్టర్ ప్లాన్‌లో గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

అభివృద్ధి ప్రణాళికలను ఖరారు చేసే ముందు క్షేత్ర స్థాయిలో సమ్మక్కసారలమ్మ ..మిగతా 2లో



## మన సార్‌కు నేనేంత చెప్తే

# అంతే

### విద్యుత్తుశాఖలో కాంట్రాక్టర్లతో బడా బ్రోకర్ సెటిల్మెంట్లు

**ఫలానా అధికారికి పోస్టింగ్ నేనే ఇప్పించా**

**ఆ సీఎండీ పోస్టింగ్ కూడా మన చలవే**

**సార్‌తో కేరళకు వెళ్లొచ్చా.. ఇవిగో ఫొటోలు**

**నేనిప్పుడు.. సార్ వాళ్ల ఇంట్లోనే ఉన్నాను**

**పోస్టింగ్ అయితే.. పనిని బట్టి లెక్క చూద్దాం**

**తలలు పట్టుకుంటున్న అధికారులు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 21(సిద్దిపేట పవర్):**

'మన సార్‌కు నేనేంత చెప్తే అంత. కావాలంటే చూడండి.. నేను ఇవాళ సార్ వాళ్ల ఇంట్లోనే ఉన్నా. ఇదే నేనున్న లోకేషన్.. చూడండి. సార్‌తో ఇప్పుడే కేరళకు వెళ్లొచ్చాను. ఇవిగో ఫొటోలు చూడండి. ఫలానా ఐఏఎస్‌కు పోస్టింగ్ నేనే ఇప్పించా. ఫలానా సీఎండీని నేనే నియమించా' ఇవీ విద్యుత్తు శాఖలో రాచకార్యాలు చక్కబెడుతున్నట్టుగా ఓ బ్రోకర్ చెప్తున్న మాటలు. ఇవన్నీ వట్టి మాటలా.. గట్టి మాటలా.. ఎవరి తరపున మాటలు అనే విషయంపై సచివాలయంలో చర్చనీయాంశంగా మారింది. సదరు ప్రైవేట్ వ్యక్తి వ్యవహారం వివాదాస్పదంగా నిలుస్తున్నది. చూస్తూ ఊరుకుంటే పెద్దల అండతో అతడు రెచ్చిపోతున్నాడని, ఐఏఎస్ అధికారులకు ఫోన్ ..మిగతా 2లో



## గ్రూప్ II సర్వీసెస్ ధృవపత్రాల పరిశీలన..

**గ్రూప్-II సర్వీసెస్ ధృవపత్రాల పరిశీలన తేదీలు విడుదల**

**హైదరాబాద్‌లో నాంపల్లి పాత క్యాంపస్‌లో ధృవపత్రాల వెరిఫికేషన్**

**TSPSC వెబ్సైట్‌లో వెబ్ ఆప్షన్లకు తుది గడువు**

**నిర్ణీత తేదీల్లో హాజరు కాకపోతే అభ్యర్థిత్వం రద్దు**




## రేపటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది

### దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానున్నట్టు ప్రధాని మోదీ ప్రకటన

**నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి కొత్త రేట్లు అమలు**

**భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు**

**దీనిని ప్రజల కోసం 'పొదుపు పండగ'గా అభివర్ణించిన ప్రధాని**

**అమల్లోకి రానున్న 5%, 18% రెండు శ్లాబుల కొత్త జీఎస్టీ విధానం**

**పేదలు, మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనమని వెల్లడి**



## బతుకమ్మకి ప్రభుత్వం ఒక రూపాయి ఇవ్వలేదు

**లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం లేదు**

**పండుగ పూట చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లో డీజిల్ పోయడానికి లేదు**

**మాటలకు ఎక్కువ.. చేతులకు తక్కువ**

**రోడ్లు గుంతల మాయమైపోయిన సిటీలో రోడ్లు**

**గుంతలు పూడ్చే తెలివి లేదు.. ఫోర్త్ సిటీపై వ్యాఖ్యలు**

**రాష్ట్రంలో వరదలకు నష్టపోయిన ప్రాంతాల్లో సహాయం చేయాలి**

**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**



**హైదరాబాద్ సెప్టెంబర్ 21(సిద్దిపేట పవర్):**

పల్లెటూర్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మిషన్ కాకతీయలో చెరువులు బాగా చేసి బతుకమ్మ మెట్లు కట్టించాడు.. బతుకమ్మ ఘాట్లు కట్టించాడు.. పండుగను అద్భుతంగా జరిపించుకోవడానికి ఫ్లడ్లైట్లు, రోడ్లు, సౌకర్యాలు ఏర్పాటు చేసేవారని, కానీ ఈరోజు బతుకమ్మకి ..మిగతా 2లో

## జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాడుతాం

**ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపుకు తెలంగాణ తీవ్ర వ్యతిరేకత**

**సుప్రీంకోర్టులో తెలంగాణ తరపున వాదనలు వినిపించనున్న ఉత్తమ్**

**కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు**

**జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాటం**



## ఇదే.. నా మరణ వాంగ్మూలం

**ఫేస్ బుక్‌లో మాజీ డీఎస్పీ నళిని సంచలన పోస్ట్**

**ఉద్యమ సమయం నుంచి ఇప్పటిదాకా జరిగిన విషయాల వివరణ**

**మరణ వాంగ్మూలం అని చెప్పడంతో ఆరోగ్యంపై ఇంటెలిజెన్స్ ఆరా**





## డ్రగ్స్‌ను తరిమేద్దాం

**విద్యార్థులు బానిసలవుతున్నారు**

**స్కూల్స్ నుంచి యూనివర్సిటీల దాకా ఇదే పరిస్థితి**

**3కే రన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

# మన సార్‌కు నేనేంత చెప్తే అంత



**మొదటిపేజీ తరువాయి**

చేసి మరీ 'ఫలానా వివరాలు పంపించండి.. సార్ అర్జెంట్‌గా పంపమన్నారు' అని అంటున్నాడట. అసలేంటీ ఇతడి ఓవరాక్షన్ అంటూ కొందరు అధికారులు బహిరంగంగానే చర్చించుకుంటూ... తలలు పట్టుకుంటూ... అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

**ఎవరీ పవర్‌ఫుల్ బ్రోకర్?**

విద్యుత్తుశాఖలో తాను ఎంత చెప్తే అంత అనీ.. ఆర్థికశాఖ నుంచి బిల్లులు మంజూరు చేయిస్తాననీ.. సచివాలయంలో మెరుపువేగంతో, ఒక్క ఫోన్‌కాల్‌తో పనులు చక్కబెడుతున్న ఈ మెరుపుతీగ పవర్ చూసి.. ఉన్నతాధికారులు కూడా ఆశ్చర్యపోతున్నారని తెలుస్తున్నది. ఇంతకీ అతడు ఎవరా.. అని బ్యాక్‌గ్రౌండ్ ఆరా తీస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో కీలక విషయాలు బయటకు వస్తున్నాయట. సదరు బ్రోకర్ స్వస్థలం ఏపీలోని కడప జిల్లా అనీ.. ఇప్పుడు మంచి పొజిషన్‌లో ఉన్న నాయకుడికి ఏండ్ల నుంచి సన్నిహితుడనీ.. కొందరు చెప్తున్నారు. గతంలో సదరు నాయకుడి వ్యక్తిగత వ్యవహారాలు చూసేవాడట. ఇప్పుడు నాయకుడు మంచి స్థానంలో ఉండటంతో.. అతడి అండదండలతో తన 'పవర్' చూపిస్తున్నాడని సచివాలయవర్గాలు చెప్తున్నాయి. గట్టి నేతతో దిగిన ఫొటోలు చూపిస్తూ కొందరిని బెదిరిస్తున్నాడట. కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు కూడా 'యవ్వారాలు' అన్నీ అతడితోనే మాట్లాతున్నారంట. కాంట్రాక్టులు ఇప్పించడం, బిల్లులు మంజూరు చేయించడమూ... గట్రా... అన్నీ పవర్‌ఫుల్ బ్రోకరే చూస్తున్నాడని విశ్వసనీయ సమాచారం.

**ఇచ్చట బిల్లులు మంజూరు చేయించబడును!**

సచివాలయంలో సదరు బ్రోకర్ ఓ నాయకుడి తరపున అన్ని వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమే కాకుండా.. కాంట్రాక్టర్లతో పర్సంటేజీలు మాట్లాడుకుని సెటిల్‌మెంట్లు చేస్తున్నాడట. కాంట్రాక్టర్లకు ఫోన్లు చేసి.. 'ఏదైనా బిల్లు పాస్ కావాలంటే నా దగ్గరకు రండి' అంటున్నాడట. ఎవరైనా కాంట్రాక్టర్లు వస్తే.. రెండు, మూడు సార్లు తిప్పించుకున్న తర్వాత 'పైనోళ్లకు 15శాతం..నా వాటా వేరే' అంటూ అంటూ బేరం పెడుతున్నాడట. 'మీతోపాటు ఇంకా ఎవరైనా నమ్మదగిన కాంట్రాక్టర్లు ఎవరైనా తీసుకురండి. బిల్లులు పాస్ చేయించేద్దాం.. నాదీ బాధ్యత. అలాగే ఇంజినీర్ల పోస్టింగ్స్ కూడా ఉంటే చెప్పండి. పోస్టులను బట్టి లెక్క చూసుకుందాం' అంటూ దందాకు తెరలేపాడట. కొందరు పెద్దల అండదండలతోనే ఆ వ్యక్తి రెచ్చిపోతున్నాడని తెలుస్తున్నది. అతడి ఆగడాల నుంచి విముక్తి కల్పించాలని ఇంధనశాఖ, విద్యుత్తు సంస్థల ఉద్యోగులు కోరుతున్నారు.

**అతడి పేరెత్తితేనే చిరాకు**

సదరు నాయకుడు ఇచ్చిన చనువుతో ప్రైవేట్ వ్యక్తి తమ నెత్తిన కూర్చుకుంటున్నాడని కొందరు అధికారులు వాపోతున్నారని తెలుస్తున్నది. ఐఏఎస్ అధికారులకు ధమ్కీలు ఇవ్వడం, కాంట్రాక్టర్లతో సెటిల్మెంట్లు చేయడంలో బ్రోకర్ ఓవర్ చేయడం వివాదాస్పదంగా మారుతున్నదని సమాచారం. బ్రోకర్ పేరును ఎవరైనా ప్రస్తావిస్తే కూడా కొందరు అధికారులు చిరాకు పడుతున్నారట. ఇటీవల బ్రోకర్... ఏదో పైరవీ లేఖ పట్టుకుని ఒక ఐఏఎస్ అధికారి వద్దకు వెళ్లగా.. 'నువ్వు ఇంకోసారి నా దగ్గరకు రావొద్దు.. వెళ్లిపో' అంటూ ఆ అధికారి చీవాట్లు పెట్టారట. మరో ఐఏఎస్ అధికారి... ఆ బ్రోకర్‌కు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడంలేదట. సచివాలయంలో పవర్‌ఫుల్ బ్రోకర్ దందాలపై కొందరు అధికారులు ఓ పెద్ద ఐఏఎస్‌కు కూడా ఫిర్యాదు చేశారని తెలుస్తున్నది.

# బతుకమ్మకి ప్రభుత్వం ఒక రూపాయి ఇవ్వలేదు



**మొదటిపేజీ తరువాయి**

రేవంత్ రెడ్డి ఒక రూపాయి ఇవ్వలేదని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. సికింద్రాబాద్ రాంగోపాల్ పేట డివిజన్ లోని కస్తూర్బానగర్ లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వరద ముంపుకు గురైన 1500 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసే కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని బాధితుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రీ మాన్ సూన్ ముందు నాలాలన్నీ క్లీన్ చేయాలి.. గతంలో కేసీఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ , కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నీ క్లీన్ చేయించేవారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ నాలాలు క్లీన్ చేయకపోవడం వల్ల నాళాల నుండి వరద రోడ్లపై పారుతుందని మండిపడ్డారు. ఒక రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో 7 , 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని, దానికి కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అని దుయ్యబట్టారు. రోడ్లు గుంతల మాయమైపోయాయని,వాటిని పూడ్చే తెలివి లేదు గాని ఫోర్త్ సిటీ గురించి మాట్లాడుతున్నాడన్నారు. ఫోర్త్ సిటీ కాంట్రాక్టర్ల కోసం ఆరాటం చేస్తున్నాడని మండిపడ్డారు. కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదని రేవంత్ రెడ్డి మాట్లాడం హాస్యాస్పదం అన్నారు. పదిమందిని పార్టీలో చేర్చుకున్నామని పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారన్నారు. లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదన్నారు. పండుగ పూట చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లో డీజిల్ పోయడానికి లేదని, మాటలకు ఎక్కువ చేతులకు తక్కువ ఇది రేవంత్ పాలన అని పేర్కొన్నారు. ఈ పండుగ పూటైనా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసి అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగను జరుపుకునేటట్టు చేయాలని కోరారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు మురికి కూపాలుగా మారాయన్నారు. వరదల్లో మునిగిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం, పేదలకు నిత్యవసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు.

# ఇదే.. మరణ వాంగ్మూలం

- **ఫేస్ బుక్‌లో మాజీ డీఎస్పీ నళిని సంచలన పోస్ట్**
- **ఉద్యమ సమయం నుంచి ఇప్పటిదాకా జరిగిన విషయాల వివరణ**
- **మరణ వాంగ్మూలం అని చెప్పడంతో ఆరోగ్యంపై ఇంటెలిజెన్స్ ఆరా**

**హైదరాబాద్ సెప్టెంబర్ 21 (సిద్దిపేట పవర్):**

మాజీ డీఎస్పీ నళిని సోషల్ మీడియాలో తన అనారోగ్యం గురించి తెలియజేస్తూ "ఇదే నా మరణ వాంగ్మూలం" అంటూ సంచలన పోస్ట్ చేశారు. తెలంగాణ ఉద్యమం వల్ల తనకు నిలువెల్లా గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం ఉవ్వెత్తున నడుస్తున్న సమయంలో డీఎస్పీగా ఉన్న నళిని రాజీనామా చేసి ఉద్యమంలో పాలు పంచుకున్నారు. ఆ సమయంలో పోలీస్ ఉన్నతాధికారులు ఆమెపై తగిన చర్యలు తీసుకున్నారు. ఇది జరిగి పన్నెండేళ్లయ్యింది. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నళిని గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. ఆమెపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయలేదు. అదే సమయంలో నళిని దయానందుని ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుని అందులోనే వేద యజ్ఞ పరిరక్షణ సమితి స్థాపకురాలిగా మారారు. గత ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నళినికి సహాయం చేయాలని భావించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెను పిలిపించుకుని మాట్లాడారు. నళినిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసి తిరిగి ఉద్యోగంలో చేరేటట్టు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. అయితే, అనారోగ్య సమస్యలతో ఉన్న తాను ఉద్యోగం చేయలేనని నళిని చెప్పారు. తనకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా ఫేస్ బుక్‌లో పోస్ట్ పెట్టిన నళిని తాను చనిపోయిన తరువాత ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయవద్దని మీడియాను కోరారు. రిజైన్డ్ ఆఫీసర్, కవయిత్రి, యజ్ఞ బ్రహ్మ అని తనను సంభోదించాలనారు. నళిని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఇంటెలిజెన్స్ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

# అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు..

**మొదటిపేజీ తరువాయి**

పూజారులతో చర్చించి, వారి సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా, ఈ నెల 23న తాను స్వయంగా మేడారం సందర్శిస్తానని, మంత్రులు, అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి డిజైన్లను ఖరారు చేస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు వెంటనే ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని కీలక సూచనలు చేశారు. "పూజారులు కోరినట్లుగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించాలి. అయితే, అమ్మవార్ల గద్దెలను (రాతి రూపాలు) మాత్రం యథాతథంగా, ఎలాంటి మార్పులు చేయకుండా ఉంచాలి," అని ఆయన స్పష్టం చేశారు. మేడారంలో నిర్మించే స్వాగత తోరణాలు, ఇతర కట్టడాలన్నీ గిరిజన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఆలయ పరిసరాల్లో స్థానిక సంప్రదాయ వృక్షాలను నాటాలని సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వి. వెంకట నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరామ్ నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు. 2026 నాటికి మేడారం జాతరను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా, భక్తులకు ఆధునిక సదుపాయాలతో నిర్వహించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.



# జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాడుతాం

- **ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపుకు తెలంగాణ తీవ్ర వ్యతిరేకత**
- **సుప్రీంకోర్టులో తెలంగాణ తరపున వాదనలు వినిపించనున్న ఉత్తమ్**
- **కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు**
- **జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాటం**

**హైదరాబాద్ సెప్టెంబర్ 21 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన జలాల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, అవసరం అయితే ఏ రాష్ట్రంతోనైనా పోరాడతామని జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదులలో తెలంగాణకు చట్టబద్ధంగా లభించాల్సిన హక్కు వాటాను కచ్చితంగా సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు ప్రతిపాదనపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోందని గుర్తుచేశారు. రేపు ఢిల్లీకి వెళ్లి తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపిస్తానని, ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును అడ్డుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తామని ఆయన స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న విచారణను ప్రస్తావిస్తూ, ఈ ప్రాజెక్టులో ఎవరైనా తప్పు చేసి ఉంటే వారు ఎంతటి వారైనా చట్టానికి అతీతులు కాదని మంత్రి హెచ్చరించారు. తగిన ఆధారాలు బయటకు వస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన వెల్లడించారు. జలాల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని వివరించిన ఉత్తమ్, ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో ఎవరితోనైనా, ఏ స్థాయిలోనైనా పోరాటానికి వెనుకాడమని ఆయన పునరుద్ఘాటించారు.



# గ్రూప్II సర్వీసెస్ ధృవపత్రాల పరిశీలన..

- **గ్రూప్-II సర్వీసెస్ ధృవపత్రాల పరిశీలన తేదీలు విడుదల**
- **హైదరాబాద్‌లో నాంపల్లి పాత క్యాంపస్‌లో ధృవపత్రాల వెరిఫికేషన్**
- **TSPSC వెబ్సైట్‌లో వెబ్ ఆప్షన్లకు తుది గడువు**
- **నిర్ణీత తేదీల్లో హాజరు కాకపోతే అభ్యర్థిత్వం రద్దు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TSPSC) గ్రూప్II సర్వీసెస్ (సాధారణ నియామకం) కింద వివిధ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన తేదీలను ప్రకటించింది. కమిషన్ వెబ్సైట్‌లో ఇప్పటికే ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లను ఉంచింది. ధృవపత్రాల పరిశీలన సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరగనుంది. రిజర్వ్ డే సెప్టెంబర్ 25గా నిర్ణయించారు. ఈ పరిశీలన సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీ (గతంలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ) పబ్లిక్ గార్డెన్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్ (పాత క్యాంపస్) లో నిర్వహించబడుతుంది.

అభ్యర్థులు సెప్టెంబర్ 22 నుండి 25 వరకు TSPSC అధికారిక వెబ్సైట్‌లో వెబ్ ఆప్షన్లను వినియోగించుకోవాలి. ఈ ఆప్షన్లు తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకుంటారని కమిషన్ స్పష్టం చేసింది. కాబట్టి అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇస్తున్నప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నిర్ణీత తేదీల్లో ధృవపత్రాల పరిశీలనకు హాజరు కాని అభ్యర్థుల అభ్యర్థిత్వం తదుపరి ప్రక్రియలో పరిగణించబడదని TSPSC హెచ్చరించింది. మరిన్ని వివరాల కోసం కమిషన్ అధికారిక వెబ్సైట్ https://www.tgpsc.gov.in ను సందర్శించాలని సూచించింది.






# డ్రగ్స్‌ను తరిమేద్దాం

- **విద్యార్థులు బానిసలవుతున్నారు**
- **స్కూల్స్ నుంచి యూనివర్సిటీల దాకా ఇదే పరిస్థితి**
- **3కే రన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ సెప్టెంబర్ 21 (సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో రోజురోజుకూ విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలువుతున్నారని, స్కూల్స్ నుంచి మొదలుకుంటే యూనివర్సిటీల వరకు పరిస్థితులు దారుణంగా ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అందరం సమైక్యంగా డ్రగ్స్‌ను అరికట్టేందుకు పోరాటం చేయాలని, అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆదివారం బీజేవైఎం ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ దగ్గర 3కే రన్‌ను నిర్వహించారు. ఈ రన్ ను కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, నషా ముక్త్ భారత్ లక్ష్యంగా డ్రగ్స్ ఫ్రీ కంట్రీగా దేశాన్ని చూడడమే లక్ష్యంగా యువతను చైతన్యం చేసేందుకు 3కే రన్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. అత్యధిక యువత కలిగిన దేశం భారత్ అని, యువ మేధస్సు కలిగిన దేశం మనదని, యువతను, దేశ భవిష్యత్‌ను రక్షించుకోవాలన్నారు. అప్పుడే దేశం మరింత అభివృద్ధి సాధించగలుగుతుందని వ్యాఖ్యానించారు. భారత ప్రభుత్వం డ్రగ్స్ ఫ్రీ కంట్రీ కోసం అనేక చర్యలు చేపడుతున్నదని, అందులో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్ మహమ్మారిని అరికడితే దేశానికి తిరుగుండదని అన్నారు. 2047 వరకు ప్రపంచంలో భారత్ నెంబర్ వన్ దేశంగా అవతరించాలంటే డ్రగ్స్‌ను తరిమికొట్టాల్సిందేనని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు కూడా దీనిని బాధ్యతగా తీసుకోవాలన్నారు. మరోవైపు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో అన్ని విభాగాల్లో ఏబీవీపీ విజయం సాధించడంపై కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గెలిచిన సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.

# రేపటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది

- **దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానున్నట్టు ప్రధాని మోదీ ప్రకటన**
- **నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి కొత్త రేట్లు అమలు**
- **భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు**
- **దీనిని ప్రజల కోసం 'పొదుపు పండగ'గా అభివర్ణించిన ప్రధాని**
- **అమల్లోకి రానున్న 5%, 18% రెండు శ్లాబుల కొత్త జీఎస్టీ విధానం**
- **పేదలు, మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనమని వెల్లడి**



**నేషనల్‌బ్యూరో సెప్టెంబర్ 21 (సిద్దిపేట పవర్):**

దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీపికబురు అందించారు. నవరాత్రుల తొలి రోజైన సోమవారం (సెప్టెంబర్ 22) నుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానుందని ప్రకటించారు. కొత్తగా అమలవుతున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని, ఇది ప్రజలకు ఒక 'పొదుపు పండగ' అవుతుందని ఆయన అభివర్ణించారు. దేశ చరిత్రలో నూతన అధ్యాయానికి ఇదే నాంది అని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం వల్ల ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరలకే సులభంగా కొనుగోలు చేయవచ్చని ప్రధాని తెలిపారు. "ఇది ప్రతి భారతీయుడికి ఒక జీఎస్టీ పొదుపు పండగలాంటిది," అని ఆయన అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం వల్ల ముఖ్యంగా పేదలు, నూతన మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనం కలుగుతుందని మోదీ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు సామాన్యులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), మధ్యతరగతి కుటుంబాలు, మహిళలు, యువతకు ప్రత్యక్షంగా మేలు చేస్తాయని ఆయన వివరించారు.

'జీఎస్టీ 2.0'గా పిలుస్తున్న ఈ కొత్త విధానంలో పన్నుల నిర్మాణాన్ని సరళీకరించారు. దీని ప్రకారం 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. కేవలం అత్యంత విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై మాత్రమే అదనంగా 40 శాతం పన్ను విధిస్తారు. సెప్టెంబర్ 4న ప్రభుత్వం ప్రకటించిన ఈ రేట్ల తగ్గింపు, 2017 జులైలో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత జరిగిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా నిలుస్తోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ ఏకాభిప్రాయంతో 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ సంస్కరణలకు ఆమోదముద్ర పడింది. ఈ నిర్ణయం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న సహకార స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. కొత్త పన్నుల విధానం వల్ల వస్తువులు చౌకగా మారడంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని, అంతిమంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



**చేర్యాల, సెప్టెంబర్ 21 (సిద్ధిపేట పవర్)** చేర్యాల మండల ప్రజలకు, రైతులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు అని చేర్యాల ప్రాంత నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి తెలిపారు ...ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి, తెలంగాణ ఆత్మ గౌరవానికి బతుకమ్మ ఒక ప్రతీక అని, పూలను దేవతగా కొలిచే గొప్ప సంస్కృతి మన తెలంగాణ రాష్టానికి మాత్రమే దక్కిందని తెలిపారు..మండల ఆడపడుచులు అందరూ ఈ బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు ఇవ్వొద్దు అని ఆయన కోరుకున్నారు..

# నరేంద్ర మోడీ ప్రభుత్వం తోనే తెలంగాణ రాష్టంలో ప్రతి గ్రామం లో అభివృద్ధి

- **బీజేపీ సిద్దిపేట జిల్లా సీనియర్ నాయకురాలు సుధారెడ్డి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 21 ప్రతినిధి**



భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్టంలో నిత్యం పేద ప్రజలకు సంక్షేమం చేయాలనీ తపన తెలంగాణ రాష్టంలో ప్రతి మహిళా కి ఆత్మ గౌరంతో బతకాలని వివిధ రూపల్లో వారికీ ప్రతి రైతు కళ్ళలో వెలుగు చూడాలని వారికీ సంక్షేమం ప్రతి పేద వాడి ముఖంలో సంతోషం చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం లో ప్రతి దాంట్లో కేంద్రం ప్రభుత్వం వాటా ఉన్నది రేపు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్టంలో బీజేపీ పార్టీ ని అధికారం లో తేవడానికి నిత్యం శ్రమీస్తున్న మా రాష్ట్ర అధ్యక్షులు రామచందరావు రావు మరియు శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు మా ప్రజ ప్రతి నిధులు బీజేపీ పార్టీ కార్యకర్తలు అని సిద్దిపేట జిల్లా సీనియర్ నాయకురాలు సుధారెడ్డి భవిష్యత్తు లో తెలంగాణ రాష్ట్రము లో అధికారం తేవడానికి నావంతు కృషి చేస్తానని నిత్యం దుబ్బాక నియోజకవర్గం లో బీజేపీ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కష్టపడి బీజేపీ పార్టీ కార్యకర్తలకు వెన్నంటే ఉండి కంటికి రెప్పలా కాపాడు కుంట అని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం బీజేపీ పార్టీ అధ్యక్షులు రామచందరావు తో కిషన్ రెడ్డి బండి సంజయ్ ధర్మ పూరి అరవింద్ రఘు నందన్ రావు అందరిసహకారం తో భవిష్యత్తు లో దుబ్బాక ను అభివృద్ధి లో ముందు వరుస లో ఉంచు తనని వారు మాట్లాడారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు ఒక ప్రతి క అని చెప్పిన దుబ్బాక మాజీ ఎంపీపీ ర్యాకం పద్మ



**దుబ్బాక సిద్ధిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 21ప్రతి నిది** భూంపల్లిమండలం చిట్టాపూర్ గ్రామం లో పితృదేవతలకు ఎంతో పవిత్రమైన మహాలయం అమావాస్యను పెత్తర మాస అని తెలంగాణ జానపదాలలో పిలుస్తారు అంటే ఈ దినాన పితృదేవతలకు సమర్పించే పూజలన్నీ వారి ప్రసాదాలుగా భావింపబడతారు నువ్వులు బియ్యం నూకలు కలిపి నైవేద్యంగా పెడతారు మన ఆడబిడ్డలందరికీ మీకు మీ కుటుంబ సభ్యులకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు

**పూల జాతరకు వేళాయె**

21 నుండి బతుకమ్మతో పల్లెలకు బతుకమ్మ కళ రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఊరు దగ్గర చెరువులలో బతుకమ్మను గంగమ్మ ఒడికి చేరుస్తారు చెరువులను ముస్తాబు చేస్తున్న అధికారులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రీతిక నవరాత్రులు రోజుకు ఒక నైవేద్యం చొప్పున నవ రాత్రులు పూజలు అందుకోనున్న దుర్గామాత అమ్మవారికి శుభాకాంక్షలు

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 21 ప్రతినిధి**


దుబ్బాక: బాధిత కుటుంబానికి అఖిల రాజ్ ఫౌండేషన్ అండగా నిలుస్తోందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ తెలిపారు. అక్బర్ పేట్, భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి రాజు ఇటీవల మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ తౌడ సత్యనారాయణ ఆదివారం బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆదుకోవడమే ధ్యేయంగా అఖిల రాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. మద్యానికి బానిసైన కొన్ని కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని, పేద కుటుంబాలు మద్యానికి బానిస కావొద్దని కోరారు. పేద పిల్లల చదువుకు అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రోత్సహిస్తోందని హామీ ఇచ్చారు. పేద పిల్లలకు క్రమశిక్షణతో కూడిన చదువు, యువతకు నైపుణ్యం పెంచడానికి ఫౌండేషన్ శక్తి వంచన లేకుండా నిరంతరాయంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బండ చిన్న నర్సింలు, కంకనాల చంద్రం, ఎడవేని లక్ష్మణ్, బిట్ల భాస్కర్, ఇనుప రవి, రాళ్ళ బండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాకలో నకిలీ నోట్ల కలకలం

- **శనివారం వారాంతపు సంతలో నకిలీ నోట్ల చలామణి.**
- **ఒకే సీరియల్ నంబర్లు ఉండడంతో నక్కిలినట్లుగా గుర్తింపు.**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 21**




ప్రతిమ వారాంతపు సంతలో రూ,200 నోట్లు కలకలం రేపిన ఘటన ఆలస్యంగా వెలిలోకి వచ్చింది. కేటుగాళ్లు జనాలు రద్దీగా ఉండే ప్రాంతం ఎంచుకొని దొంగ నోట్ల చెలామానికి ప్రయత్నాలు చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లో శనివారం వారాతంపు సంత కావడంతో జనాలు రద్దీగా ఉండేది గమనించి కూరగాయల మార్కెట్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కూరగాయలు కొనుగోలు చేసి కూరగాయలు విక్రయిస్తున్న మహిళకు రూ,200 నోట్లు నకిలీవి ఇచ్చి వెళ్లారు. కూరగాయలు విక్రయించే మరో వ్యక్తికి ఇచ్చే సందర్భంలో ఆ నోట్లో నకిలివిగా గమనించగా ఒకే సీరియల్ నెంబర్లతో ఉండడంతో నకిలీ నోట్లు గా గుర్తించారు. వెంటనే కూరగాయలు విక్రయిస్తున్న వారు అప్రమత్తమై మార్కెట్లో రూ,200 నోట్లు చలమని అవుతున్నాయని అందరు జాగ్రత్తగా ఉండాలంటూ తెలిపారు.

# వెల్ఫేర్ బోర్డును ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు

- **పెంచిన ఇన్సూరెన్స్ వెంటనే అమలు చేయాలి.**

**దుబ్బాక సిద్ధిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 21 ప్రతి నిధి** సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండల స్థాయి CITU బిల్డింగ్ & అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సమావేశం CITU కార్యాలయంలో CITU దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా citu జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ గత కొన్నిసంవత్సరాలుగా CITU ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన పలితంగా BCW కార్మికులకు పెంచిన ఇన్సూరెన్స్ ను వెంటనే అమలు చేయాలనీ,వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడాన్ని వ్యతిరేకించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేస్తూ భవన నిర్మాణ కార్మికులకు వర్తించే ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని పెంచిందనీ,ప్రమాదవశాత్తు మరణిస్తే గతంలో 6,00,000 ఉంటే వాటిని 10 లక్షలకు సాధారణ మరణం చెందితే లక్ష 30 వేల నుండి రెండు లక్షలకు పెంచిందనీ,వాటిని ఇప్పటివరకు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే లబ్ధిదారులకు అందే విధంగా కృషిచేసిందనీ,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించి వాళ్ల ద్వారా ఇన్సూరెన్స్ సౌకర్యాలను అందించాలని చూస్తుందనీ విమర్శించారు.ఇలా ప్రైవేటు కంపెనీలకు అప్పగించడం బీసీ డబ్ల్యూ సిఐటియు పూర్తిగా వ్యతిరేకిస్తుందనీ,వీటిని ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే అందించాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ వ్యక్తుల జోక్యం సరైంది కాదని హెచ్చరించారు. అలాగే పెండింగ్లో ఉన్న ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వెంటనే పరిష్కారం చేయాలని లేబర్ కార్డును సుమారుగా జిల్లాలో 80 వేల మంది కార్మికులు ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉంటే రెన్యువల్ అయినయ్ మాత్రం కేవలం 45000 అని ఇంకా 35 వేల ఇన్సూరెన్స్ కార్డులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారూ.వాటిని లేబర్ అధికారులు భవన నిర్మాణ కార్మికులు రెన్యువల్ చేసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఇన్సూరెన్స్ కార్డు వచ్చే విధంగా చొరవ చూపాలన్నారు.రాబోయే కాలంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పైన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.దుబ్బాక మండల అధ్యక్షులుగా మాడవైన నాగరాజు (బుల్లెట్ రాజు) కార్యదర్శిగా శెట్టి.శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా నరేష్,యాదమ్మ, బాలకిషన్ ,శ్యామల...సహాయ కార్యదర్శులుగా కాకి మల్లేశం, శ్రీనివాస్ ,రమేష్ కోశాధికారిగా సౌడు వెంకటస్వామి లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.






## దసరా సెలవులలో ప్రైవేటు పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తే దాడులు తప్పవు.

- **అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల సమితి హెచ్చరిక**

**చేర్యాల, సెప్టెంబర్ 22 (సిద్ధిపేట పవర్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక బతుకమ్మ దసరా పండగల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే పాఠశాలలపై దాడులు చేస్తామని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్కే యాసిన్ హెచ్చరించారు ఈ సందర్భంగా చేర్యాలలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలను సందర్శిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సాంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీకైనా బతకమ్మ దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించిందని కానీ కొన్ని పాఠశాలలు ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను పాఠశాలకు రప్పించి తరగతులు నిర్వహించడం సరైన పద్ధతి కాదని వారు హెచ్చరించారు ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు తరగతులు నిర్వహిస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలపై దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు వెంటనే విద్యాశాఖ అధికారులు వివిధ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు హెచ్చరికలు జారీ చేయాలని వారు విద్యాశాఖ అధికారులను కోరారు ఈ కార్యక్రమం లో చేర్యాల మండల సహాయ కార్యదర్శి పోతుగంటి ప్రశాంత్ చేర్యాల మండల ఉపాధ్యక్షులు గిరిక అభినవ్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు..

## నిరాశ్రయులకు దుస్తుల పంపిణీ

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 21 (సిద్దిపేట పవర్):**



హైదరాబాద్ సిటీలోని పలు ప్రధాన రహదారుల ఫుట్ పాత్ లపై దుర్భర జీవితం గడుపుతున్న నిరాశ్రయులు, సంచార జాతుల వారికి స్కై ఫౌండేషన్ నిర్వహకులు ఆదివారం దుస్తులు, ఫుడ్డును అందచేశారు. గత 13 ఏండ్లుగా ఫుట్ పాత్ ఆనాధలకు పలు సేవా కార్యక్రమాలను వారు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై.సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, వాలంటీర్లు పాల్గొన్నారు

## అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:** గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ,ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని అమావాస్య రోజున అన్నదానం చేస్తే పితృదేవతలకు మోక్షం కలుగుతుందని మహాలయ అమావాస్య సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి దాదాపు 11 మంది పురోహితులకు బియ్యం నిత్యవసర వస్తువులు అందజేసి అమావాస్య అన్నదాన కార్యక్రమం అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ ఏ ఏం సీ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్ ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య,ఎర్రం శ్రీనివాస్ కైలాస ప్రభాకర్ కొమరవెల్లి సుధాకర్ సంపత్ రమేష్ నంగునూరి విజయ్ విజయ్ దొంతుల సత్యనారాయణ అయ్యప్ప శ్రీనివాస్ రుక్మయ్య,కైలాస ప్రశాంత్ శ్రీను ఉప్పల కృష్ణమూర్తి గౌరీ శంకర్,శ్రీహరి కాపర్తి సంతోష్ పడకంటి రవీందర్ ఉప్పల చంద్ర శేఖర్ శంకరయ్య, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం

- **నేటి నుంచి పూల పండుగ.. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ..**
- **బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక..**
- **తెలంగాణలోని ప్రతి ఊరు రంగురంగుల పూలతో సుందరంగా మారుతోంది..**

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 21 ప్రతినిధి**

ప్రపంచమంతా పూలతో పూజిస్తే.. పూలనే పూజించే గొప్ప సంస్కృతి మనది. ప్రకృతిని ఆరాధించే మహోన్నత వారసత్వానికి ప్రతీక మన బతుకమ్మ పండుగ. అమావాస్య మొదలు దుర్గాష్టమి వరకు జరిగే మహోన్నత వేడుక. మొదటి రోజైన అమావాస్య నాడు 'ఎంగిలిపూల' బతుకమ్మను ఈరోజు పేరుస్తారు... సాధారణంగా మహాలయ అమావాస్య నాడు ఎంగిలి పూల బతుకమ్మ మొదలవుతుంది. ఈ రోజున ఇంటి యజమాని పితృదేవతలకు తర్పణాలు విడుస్తారు. పిండ ప్రదానం చేయలేని వాళ్లు పెద్దల పేరిట బ్రాహ్మణుడికి సాయిత్యం (వంట సామగ్రి) ఇస్తారు.. ఈ సందర్భంగా పెద్దలకు ప్రీతిగా పెసరపప్పు గారెలు, పాయసం నైవేద్యంగా సమర్పిస్తారు. సాయంత్రం గుమ్మంలో నీళ్లు చల్లి, ముగ్గులు పెడతారు. ఉదయాన తెచ్చుకున్న తంగేడు పూలు, గుమ్మడి పూలు, గునుగు పూలతో తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మ పేర్చుతారు. వీధిలోని వారంతా బతుకమ్మ ఆడతారు. ఉదయం నానబెట్టిన (మిగిలిన వడపప్పు) పెసరపప్పు, దోసకాయ ముక్కలు నైవేద్యంగా పెడతారు. పెద్దలకు పెట్టగా మిగిలింది కనుక ఎంగిలి (వాడిన) పప్పుగా, భోజనాలయ్యాక పేర్చే బతుకమ్మ కనుక దీనిని ఎంగిలి పూల బతుకమ్మ అని పిలుస్తుంటారు. ఇవాళ్టి నుంచి మొదలయ్యే బతుకమ్మ సందడి తెలంగాణ వైభవాన్ని తొమ్మిది రోజులు చాటుతుంది... ఇక రెండోరోజు అటుకుల బతుకమ్మ, మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగోరోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదోరోజు అట్ల బియ్యం బతుకమ్మ, ఆరో రోజున అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదోరోజు బతుకమ్మ అని పిలుచుకుంటారు.

## ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

- **పితృపక్షాల అల్పాహారం పంపిణీ ముగింపు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:** గజ్వేల్ మండలం ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మహాలయ అమావాస్య రోజు వరకు గత 15 రోజులుగా పితృపక్షాల సందర్భంగా ప్రతిరోజు ఉదయం అల్పాహార పంపిణీ నిర్వహించడం అభినందనీయమని, ప్రతి రోజు క్రమం తప్పకుండా అల్పాహారం లాభా పేక్ష లేకుండా అందజేసిన సామా శ్రీధర్ కు, అల్పాహారం పంపిణీ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ నాయకులు తోట బిక్షపతి ఆదిమూలం నారాయణ తోడుపునూరి కాశీనాథ్ సిరిపురం సత్యనారాయణ అంతునూరి శివకుమార్ కైలాస ప్రశాంత్ బి సంతోష్, అత్తెల్లి నాగేందర్, సామ శ్రీధర్,కొడిప్యాక రాజశేఖర్, గందే సంతోష్, చెన్న మధు, దూబకుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# దసరా సెలవులలో ఊళ్ళల్లోకి వెళుతున్నారా జాగ్రత్త

- బతుకమ్మ/ దసరా పండుగల రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు, దొంగతనాలు జరగకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి*

దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 21 ప్రతినిధి



ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు, బంగారం, దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలి దొంగతనాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది సిద్దిపేట జిల్లాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలి*

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.,**

బతుకమ్మ దసరా పండుగ దృశ్య చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నాం. పట్టణాలలో గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నాం ముఖ్యంగా సోషల్ మీడియా వాట్సప్ స్టేటస్ లలో మేము మా గ్రామానికి వెళుతున్నాము అని సమాచారం పెట్టవద్దు స్టేటస్ లో కూడా పెట్టుకోవద్దు దొంగతనాలనివారణకు ఈ కింది జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

ఉదయం/పగలు వేళలల్లో పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, తదితర వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలి.

రాత్రివేళ అనుమానంగా కాలనీలో సంచరించేవారి గురించి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలి.

శివారు కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి.

విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దన్నారు. ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిదని సూచించారు.

వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా చూసుకోవాలన్నారు.

పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవటం మంచిదన్నారు.

ఇంట్లో కుటుంబసభ్యులు బయటకు వెళ్ళినప్పుడు ఇంట్లో ఉన్న మహిళలు, వృద్ధుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని, ఏ పొరపాటుగా నమ్మి ఉండవద్దని హెచ్చరించారు.

ఊరు వెళ్ళేటప్పుడు ఖరీదైన వస్తువులను ఇంట్లో పెట్టకపోవటమే మంచిదన్నారు.వాటిని బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలన్నారు.

తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వడంమంచిదన్నారు.

పోలీస్‌శాఖ వారికి కొత్తవారి కదలికలపై, దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలని కోరారు.

ప్రత్యేకంగా చుట్టు పక్కల వారి సెల్‌ఫోన్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు సమీప పోలీస్‌స్టేషన్లను సంప్రదించాలని తెలిపారు.

రాత్రి సమయంలో బీట్, మరియు పెట్రోలింగ్ గస్తి ముమ్మరం చేయబడును,

బయటికేళ్లేటప్పుడు తాళలను ఒకటికి రెండు సార్లు సరిచూసుకోండి.

కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ / పెట్రోలింగ్ కానిస్టేబుల్ ల నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.

బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతో పాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.

ఊరికి వెళ్లే హడావుడిలో ఇంట్లో విలువైన వస్తువులు మరిచిపోవద్దని పోయిన తర్వాత బాధపడే బదులు ముందే జాగ్రత్త చర్యలు తీసుకుంటే అందరికీ మంచిదని సూచించారు. బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా పెద్ద పెద్ద కంపెనీలు మంచి మంచి ఆఫర్లు ఇచ్చినందున ఇదే అదునుగా భావించి సైబర్ నేరగాళ్లు డూప్లికేట్ ఐడి క్రియేట్ చేసి ప్రజలను మోసం చేసే అవకాశం ఉన్నందున, ఆన్లైన్ షాపింగ్ చేసేవారు అప్రమత్తంగా ఉండాలని పూర్తి అవగాహన కలిగి ఉండి షాపింగ్ చేయాలని సూచించారు. మోసపోయి విలువైన డబ్బులు పోగొట్టుకోవద్దనితెలిపారు*

అవసరం లేకుండా వచ్చే మెసేజ్ లల్లో బ్లూ కలర్ లింకులను ఓపెన్ చేయవద్దని, ఓపెన్ చేసి కష్టపడ్డ సొమ్మును ఫైబర్ నేరగాళ్లకు అప్పగించ వద్దని సూచించారు.*

లాటరీ తగిలిందని, ఏదో గిఫ్ట్ వచ్చిందని, కారు వచ్చిందని, బైక్ వచ్చిందని, డబ్బులు వచ్చాయని, విలువైన వస్తువులు తక్కువ ధరకు ఇస్తామని, వచ్చే లింకులను నమ్మవద్దు వచ్చే మెసేజ్లను నమ్మవద్దు నమ్మి మోసపోవద్దు*

సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా వుండాలి*

సైబర్ నేరాల్లో మీరు డబ్బులు పోగొట్టుకున్నారా వెంటనే లేదా, 24 గంటల లోపు ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ*.

సైబర్ నేరం జరగగానే తక్షణమే ఫోన్ చేయవలసిన నెంబర్లు జాతీయ హెల్ప్ లైన్ నం. 1930, 112, 100.*

NCRP portal (www.cybercrime.gov.in) లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు.*

అత్యవసర సమయంలో డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు

# ట్రయల్ రన్ విజయవంతం కావడంతో బిఆర్ఎస్ నాయకుల హర్షం

- ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కి ఆద్యం పోసింది ముమ్మాటికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి




**నంగునూరు, సెప్టెంబర్ 21(సిద్దిపేట పవర్)** సిద్దిపేట నంగునూరు మండలం నర్మెటలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కేవలం ఒక పరిశ్రమ కాదని, ప్రాంతీయ రైతాంగానికి దీర్ఘకాల మేలు చేసే ఉద్యమమని నంగునూర్ మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు తెలంగాణ ఆవిర్భావం తర్వాత రైతులకు కొత్త పంటల అవకాశాలు, ఆదాయ వనరులు సృష్టించాలని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు కలసి ముందుచూపుతో ప్రణాళిక వేసి ఈ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారన్నారు నంగునూర్ మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో నంగునూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి రెడ్డి,కోల రమేష్ గౌడ్, మాట్లాడుతూ పామ్ ఆయిల్ సాగు ద్వారా రైతులు అంతర్జాతీయ మార్కెట్‌కి చేరుకునే అవకాశం ఉందని, ఫ్యాక్టరీ ఏర్పాటుతో ప్రాంతీయ ఉపాధి పెరుగుతుందని అన్నారు. సంవత్సరాల కఠోర శ్రమ, అనేక అడ్డంకులు దాటి ప్రాజెక్ట్ నిర్మాణం కొనసాగిందని ఇటీవల మిషన్ ట్రయల్ రన్ విజయవంతం కావడం, ఆ కల నిజమవుతున్న సంకేతమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏం చేయకుండానే మనం వేసిన పునాదులపై గొప్పలు చేరుకుంటుందని మండిపడ్డారు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపకపోవడం పట్ల రైతుల తరపున మంత్రి లకు కృతజ్ఞతలు తెలిపారు. నర్మెట ఫ్యాక్టరీ పూర్తి స్థాయిలో ఉత్పత్తి మొదలైతే సిద్దిపేటతో పాటు పక్క జిల్లాల రైతులకూ కొత్త ఆశలు నింపబోతోందని. ఇది తెలంగాణ రైతాంగానికి దూరదృష్టి, దీక్ష కలిసిన మోడల్ ప్రాజెక్టుగా నిలుస్తుందనే విశ్వాసం స్థానికులలో వ్యక్తమవుతోందని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకట్ రెడ్డి,కరెడ్ల లక్ష్మారెడ్డి,మంత్రి రాంరెడ్డి, మహేందర్ గౌడ్,రేకులపల్లీ మహిపాల్ రెడ్డి, కనకయ్య, అనిల్, రాజేందర్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

# గాంధీ మెడికల్ కాలేజ్‌లో రాష్ట్ర స్థాయి ఈ ఎన్ టీ వైద్యుల సదస్సు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 21 ( సిద్దిపేట పవర్ ) :**




తెలంగాణ ఈఎన్టీ వైద్యుల సంఘం (ఏఓఐ) ,గాంధీ మెడికల్ కాలేజ్ ఈఎన్టీ విభాగం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన AOI TG CON-2025 రాష్ట్ర స్థాయి ఈఎన్టీ వైద్యుల రెండు రోజుల సదస్సు ఆదివారం ముగిసింది. రెండు రోజుల సదస్సులో దేశవ్యాప్తంగా ప్రముఖ ఈఎన్టీ వైద్య నిపుణులు, శస్త్రచికిత్స వైద్యులు, పరిశోధకులు, యువ వైద్యులు పాల్గొన్నారు. ఆధునిక సాంకేతికతలు, కొత్త చికిత్సా విధానాలు, తాజా పరిశోధనలు పై విస్తృత చర్చలు జరిగాయి. ఈఎన్టీ యొక్క అన్ని ఉపవిభాగాలు ఓటాలజీ, రైనాలజీ, లారింజాలజీ, హెడ్ & నెక్ ఆంకాలజీ, పీడియాట్రిక్ ఈఎన్టీ , స్కల్ బేస్ సర్జరీ, ఎండోస్కోపిక్ & రోబోటిక్ సర్జరీలపై జరిగిన చర్చలో వైద్యులు పాల్గొన్నారు. యువ వైద్యులకు శాస్త్రీయ పత్రాల ప్రదర్శనలు, పోస్టర్ ప్రెజెంటేషన్స్ ద్వారా అనుభవం పెంచే అవకాశం కల్పించారు. ఆధునిక వైద్య పరికరాల ప్రదర్శన కూడా సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..ఈ సదస్సు ద్వారా యువ వైద్యులకు అత్యాధునిక పరిజ్ఞానం చేరుతుందని,రోగులకు మెరుగైన చికిత్సా విధానాలు అందించడంలో ఇది సహకరించనుందన్నారు.వైద్యుల మధ్య అనుభవాల మార్పిడి, పరిశోధన, సేవా రంగాల్లో కొత్త మార్గాలు సుగమం అవుతాయన్నారు. గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే.ఇందిరా, సూపరింటెండెంట్ డా.వాణి, తెలంగాణ ఈఎన్టీ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శోభన్ బాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ భూపేందర్ సింగ్ రాథోడ్, వైస్ ప్రెసిడెంట్ డా.రమేశ్,సెక్రటరీ డా.ఆనంద్ తో పాటు దాదాపు 700 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారు. విజయవంతంగా రెండు రోజుల ఈ ఎన్ టీ సదస్సును నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు

# తల్లీబిడ్డల ఆరోగ్యానికి పెద్దపీట వేయాలి

- గర్భంలో ఉండగానే శిశువులనూ పరీక్షించాలి
- ఇద్దరిలో ఏ ఒక్కరికి సమస్య ఉన్నా పరిష్కరించాలి
- ఇందుకు అన్ని విభాగాల వైద్యుల సేవలు అవసరం
- గైనకాలజిస్టు- ఇతరుల సమన్వయంతోనే సత్ఫలితాలు
- కిమ్స్ కడల్స్ లో నిర్వహించిన హోప్ సదస్సులో వైద్యులు



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 21 ( సిద్దిపేట పవర్ ):**

గర్భవతులు పరీక్షల కోసం వచ్చినప్పుడు తల్లీబిడ్డలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా అంచనా వేయాలని, ఇద్దరిలో ఏ ఒక్కరికి ఎలాంటి సమస్య ఉన్నా.. ఇతర విభాగాల వైద్యులతో సమన్వయం చేసుకుని ముందుగానే తగిన చికిత్సలు అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సీనియర్ వైద్యులు సూచించారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఆదివారం నిర్వహించిన హైరిస్క్ ఆబ్స్టెట్రిక్స్ అండ్ పెరినాటాలజీ హోప్ అనే సదస్సులో ఈ విషయాలు వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి 250 మందికి పైగా వైద్యులు, ప్రధానంగా గైనకాలజిస్టులు, పిల్లల వైద్యనిపుణులు దీనికి హాజరయ్యారు. దేశం నలుమూలల నుంచి కార్డియాలజిస్టులు, న్యూరోసర్జన్లు, గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు, నెఫ్రాలజీయూరాలజీ విభాగాల నిపుణులు.. ఇలా పలు విభాగాలకు చెందిన 60 మంది అత్యంత సీనియర్ వైద్యులు వచ్చి తమ తమ విభాగాలలో తల్లీబిడ్డలకు ఎలాంటి సమస్యలు ఉండే అవకాశాలుంటాయో, వాటిని ఎలా గుర్తించి చికిత్సలు అందించాలో వైద్యులకు వివరించారు. కిమ్స్ కడల్స్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ త్రిపురసుందరి, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వేమ పద్మావతి, నేతృత్వంలో ఈ సదస్సు జరిగింది. దీనికి శాస్త్రీయ కమిటీ సభ్యులుగా డాక్టర్ చీపురుపల్లి వసుంధర, డాక్టర్ జి.ఉమాదేవి, డాక్టర్ ఎం. మాధవి, డాక్టర్ శశికళా జైన్, డాక్టర్ ఎన్. బిందుప్రియ,డాక్టర్ సింధూర వడ్డమాని వ్యవహరించారు. సదస్సులో కిమ్స్ కడల్స్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్ మాట్లాడుతూ, “గర్భిణులు ఆస్పత్రికి వచ్చినప్పుడు పరీక్షలు చేస్తే ఆమెకు, లోపలి శిశువుకు రకరకాల సమస్యలు ఉండొచ్చు. వాటన్నింటినీ నయం చేయడానికి అన్ని విభాగాల వైద్యులు ఒకేచోట ఉండడం చాలా ముఖ్యం. ఉదాహరణకు తల్లికి గానీ, శిశువుకు గానీ గుండె సమస్య ఉంటే కార్డియాలజిస్టు అవసరం ఉంటుంది. వాళ్లకు, గైనకాలజిస్టుకు మధ్య సరైన సమన్వయం ఉండాలి. అప్పుడే తల్లీబిడ్డలను సరిగా కాపాడగలం. అలాగే శరీరంలో వివిధభాగాల్లో సమస్యలుండొచ్చు. రోగనిరోధక శక్తి అసలు లేకపోవడం, బాగా ఎక్కువ ఉండడం, మెదడులో సమస్యలు, ఉదరం, లివర్, కిడ్నీల్లో సమస్యలు, రక్తసంబంధిత సమస్యలు, గర్భిణికి క్యాన్సర్ ఉండొచ్చు.. ఇలాంటి ఏ సమస్య ఉన్నా కూడా అత్యాధునిక పరిశోధనల ఆధారంగా చికిత్సలు ఎలా చేయాలన్న విషయమై ఇక్కడ చర్చించిన విషయాలు అందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. ఇది రోగుల ఆరోగ్యంపై మంచిప్రభావం చూపించింది. తల్లీబిడ్డల ఇద్దరి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయి అని తెలిపారు. కిమ్స్ కడల్స్ లో గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ త్రిపురసుందరి మాట్లాడుతూ, “గర్భవతులు ఎప్పటికప్పుడు తగిన వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. దానివల్ల వాళ్ల ఆరోగ్యంతో పాటు, గర్భస్థ శిశువు ఆరోగ్యం ఎలా ఉందన్నది కూడా ఇప్పుడు వస్తున్న అత్యాధునిక పరీక్షల ద్వారా తెలుస్తుంది. ముందుగానే తెలుసుకుంటే చాలా సమస్యలకు మంచి చికిత్సలు ఉంటాయి. వీటి గురించి గర్భవతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రధానంగా గైనకాలజిస్టుల మీదే ఉంటుంది. స్కానింగ్ అంటే కొంతమందిలో అపోహలు ఉంటాయి. అలాంటివాటిని దూరం చేసి, సమగ్ర వైద్య పరీక్షల ఆవశ్యకతను వారికి వివరించాలి. తద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడాలి అని సూచించారు.



# రాజకీయ లబ్ధి కోసం విమర్శిస్తే సహించేది లేదు

- తమ స్థలాలకు గతంలోనే కోర్టు క్లీన్ చీటీ ఇచ్చింది
- పనికిమాలిన ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తాం
- బీ ఆర్ యస్ నేత బూరుగుపల్లి తాజా మాజీ సర్పంచ్ వంటేరు విజయ వర్ధన్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

బిఆర్ఎస్ నేత బూరుగుపల్లి తాజా మాజీ సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి గజ్వేల్ సీఎం క్యాంపు ఆఫీస్ లో మీడియా సమావేశంలో ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం తమపై విమర్శలు చేస్తే సహించేది లేదని ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువల పేరిట తమ కుటుంబాన్ని వివాదంలోకి లాగుతే బిజెపి నేతలపై పరువు నష్టం దావా వేస్తామని వంటేరు విజయవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.ప్రజ్ఞాపూర్ ఊర చెరువు మత్తడి నీళ్లకు ప్రతాప్ రెడ్డి గారి వెంచర్కు ఎలాంటి సంబంధం లేదు అని తెలిపారు మత్తడి నీళ్లకు వెంచర్ కు కిలోమీటర్ దూరం ఉంది అని తెలిపారు.మత్తడి నీళ్లు వెళ్లే మార్గం పార్టీవేశ్వర నగర్ లో ఉండేది కానీ అప్పుడున్న మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అవినీతి మత్తుల జోగుతూ ఎంతసేపు ప్లాట్ల మీద , ఫామ్ హౌస్ ల నిర్మాణాల మీద , ఉన్న శ్రద్ధ ఆరోజు గజ్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో లేదన్నారు భాస్కర్ తన హయాంలో అభివృద్ధిని గాలికి వదిలేసి అవినీతికి అక్రమాలకు పాల్పడి మీ హయాంలో కల్వర్టులు మూసుకుపోయిన కూడా భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందన్న విషయం తెలిసి కూడా పట్టించుకోకుండా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు ఆరోజు మీరు చేసిన ఘనత వల్లే ఈరోజు ప్రజ్ఞాపూర్ ఊర చెరువు నీళ్లు రోడ్లపైకి వస్తున్నాయని తెలిపారు దాని పాపం మీదేనన్నారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే ఇప్పటికైనా పార్టీవేశ్వర నగర్ ప్రజ్ఞాపూర్ మత్తడి కల్వర్టు పనులకు మీ ఎంపీ గారి నిధుల తీసుకువచ్చి కల్వర్టు పనులను పునరుద్ధరించి సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులకు సవాల్ విసిరారు ఇప్పటికీ వరకు మీ ఎంపీ నిధులనుండి ఒక్క రూపాయి అయినా గజ్వేల్ అభివృద్ధికి తీసుకువచ్చార అని ప్రశ్నించారు.గతంలో కెసిఆర్ ప్రభుత్వం కల్వర్టు పనులకు 14 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే ప్రస్తుతమున్న ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. గాడిపల్లి భాస్కర్ మీరు మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు మీరు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి మీరు చేసిన అక్రమ అవినీతిలను కప్పిపుచ్చుకోవడానికి కల్వర్టుల మూసివేతకు కారణమైన అప్పటి మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ రాజకీయ లబ్ధి పొందాలని ఉద్దేశంతో చేస్తున్న అవగాహన లేకుండా మతిభ్రమించి మాట్లాడుతున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.మీ మున్సిపల్ చైర్మన్ హయాంలోనే మా యొక్క వెంచర్ లో 216 ప్లాట్లకు చట్టాపరంగా అనుమతులు వచ్చాయన్నారు అది తెలిసి కూడా మీరు సోయి లేకుండా మాట్లాడటం చాలా సిగ్గుచేటని తెలిపారు.మా వెంచర్ కు అన్ని రకాలుగా చట్టాపరమైన అనుమతులు ఉన్నాయని ఎక్కడ కూడా అభియోగాలు లేవని తెలిపారు.గత ఎన్నికలలో గజ్వేల్ ప్రజలు మీకు డిపాజిట్ లు కూడా రాలేదని, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో గెంటేసిన మీ వక్రబుద్ధి మారలేదని బిజెపిలో చేరి ఐదు ఓట్లు 10 ఓట్లు లేని మాట్లాడుతూ రాజకీయంగా లబ్ధి పొందాలనే మీ దురాచాలన చాలా సిగ్గుచేటని తెలిపారు.కానీ గజ్వేల్ మున్సిపల్ ప్రజలు చాలా చైతన్యవంతులని మీకు రాజకీయంగా రిటైర్మెంట్ ఇచ్చేశారని ఇప్పుడు మీరు నిర్మించుకున్న ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకోవాలని హితవు పలికారు.గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంచర్ విషయంలో ఎన్నో ఇబ్బందులు పెట్టిన చట్టపరంగా ఎదుర్కొని కలెక్టర్ ఆర్డీవో ,ఎమ్మార్వో ఇరిగేషన్ ఎస్సీలు ఈ ఈ లు అన్ని రకాలుగా దర్యాప్తు చేసి అన్ని రకాలుగా అనుమతులు ఉన్నాయని ఆ విషయాన్ని హైకోర్టు కూడా వెంచర్ సక్రమంగా ఉందని చెప్పడం జరిగిందని హైకోర్టు క్లీన్ చీట్ ఇచ్చి అన్ని విధాల అనుమతిలిచ్చి తమకు ఫేవర్ గా జడ్జిమెంట్లు కూడా వచ్చాయన్నారు అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆధారాలను ఈరోజు మీడియా ముఖంగా ఆధారాలను చూపించారు. కొంతమంది జ్ఞానం లేకుండా పది ఓట్లు లేనోళ్లు కూడా మాట్లాడటం చూస్తే జాలేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా పనికిమాలిన ఆరోపణలు మానుకొని నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు లేనిపక్షంలో ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టారీత్యా కేసులు వేసి పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బెండ మధు గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా కౌన్సిలర్ మరికంటి

